క్లుప్తంగా

శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

రణస్థలం: మండలంలోని బంటుపల్లి పంచాయతీకి చెందిన యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పల్లె ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలన్నారు. ప్రజల్లో భక్తిభావం పెరిగి ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెలిచేటి సురేష్ కుమార్, కాకి సత్యనారాయణ, కాకి చిన్న, రమణ, గురాన జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

450 మందికి ఆరోగ్య పరీక్షలు


వైద్య సేవలు అందజేస్తున్న వైద్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) ఎస్ఎంపురం క్యాంపస్‌లో గురువారం రెండో రోజు వైద్య శిబిరం కొనసాగింది. సహాయ మిత్ర ఆధ్వర్యంలో రాగోలుకు చెందిన జెమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులు వైద్య సేవలు అందజేశారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ పర్యవేక్షించారు. 450 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదిరి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎస్ఎంసీ ఎన్నిక


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న రేగాల లక్ష్మి

ఎచ్చెర్ల: లావేరు మండలం సిగిరికొత్తపల్లి గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌లో ఎస్ఎంసీ ఎన్నిక గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు చైర్‌పర్సన్‌గా రేగాల లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్‌గా ఎలిగాన ఉమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల రామినాయుడు, మీసాల రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ


మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, నాయకులు


ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని బడివానిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయిదర్బార్‌లో అన్నదానం


అన్నదానంలో పాల్గొన్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: బొందిలీపురంలోని సాయిదర్బార్‌లో గురువారం అన్నదానం నిర్వహించారు. అంతకుముందు అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మ ఆధ్వర్యంలో స్వామికి హారతి, వస్త్రాలంకరణసేవ, పుష్పాలంకరణ సేవ జరిగింది.

ఎస్పీని కలిసిన ఎస్ఐలు


ఎస్పీకి పూలకుండీ బహూకరిస్తున్న ఎస్ఐ లావణ్య

శ్రీకాకుళం క్రైమ్ : సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో వివిధ స్టేషన్లలో బాధ్యతలు చేపట్టిన ఎస్ఐలు ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డిని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీని కలిసిన వారిలో బి.లావణ్య (పాతపట్నం), ఇ.చిన్నంనాయుడు (ఇచ్ఛాపురం టౌన్), బి.అశోక్‌బాబు (జలుమూరు), సత్యనారాయణ (పొందూరు)లు ఉన్నారు.



కఠినమైన చట్టాలు ఉండాలి

కోల్‌కత్తాలో మహిళా వైద్య విద్యార్థినిపై హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి. అప్పుడే దాడులు చేసేవారికి భయం కలుగుతుంది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు నేరుగా ఉరితీయాలి. అప్పుడే సమాజంలో దాడులు చేసినవారికి భయం కలుగుతుంది.

– ఆశపు సుభాషిణి, ఎంఎల్‌హెచ్‌పీ, పెంట పీహెచ్‌సీ, జి.సిగడాం





రక్షణ కల్పించాలి

మారుమూల పల్లెల్లో వైద్య సేవలను అందిస్తున్న ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి. అప్పుడే రోగులకు సరైన వైద్యం అందుతుంది. విధులో ఉన్న మహిళా వైద్యులకు ప్రత్యేక రక్షణ ప్రభుత్వం కల్పించాలి. దాడులు చేసిన వ్యక్తులకు కఠినమైన శిక్ష వేయాలి.

– కాలి ఇమ్లా, ఎంఎల్‌హెచ్‌పీ, దేవరవలస, బాతువ పీహెచ్‌సీ, జి.సిగడాం

అంతా అస్తవ్యస్తం..!

- వర్షంలోనే వ్యవసాయ యాంత్రీకరణ మేళా
- సరైన ఏర్పాట్లు చేయకపోవడంపై సందర్శకుల మండిపాటు

శ్రీకాకుళం రూరల్:

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలోనే వ్యవసాయ యాంత్రీకరణ మేళా నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. గురువారం రాగోలులోని ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన సంస్థలో నిర్వహించిన ఈ మేళాతో రైతులు, విద్యార్థులు, అధికారులు, నాయకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షాలు కురుస్తాయని రెండు రోజులు ముందుగానే వాతావరణ శాఖ హెచ్చరించినా రాగోలు వ్యవసాయశాఖ నిర్వాహకులు మాత్రం సరైన ముందస్తు ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెందిన యంత్రాలతో పాటు ప్రైవేట్ యాజమాన్యాలు తెచ్చుకున్న యంత్రాలు సైతం వర్షంలోనే పెట్టాల్సిన పరిస్థితి దాపురించింది. చివరికి సమావేశం వాకలవలసలో ఏర్పాటు చేయడం కూడా విమర్శలకు దారితీసింది.


వర్షానికి అస్తవ్యస్తంగా మారిన ప్రాంగణం వేదిక


రాయితీ యంత్రాలు


వర్షంలోనే స్టాల్స్‌ను సందర్శిస్తున్న రైతులు, విద్యార్థులు


ఎక్కడ కుర్చీలు అక్కడే..

విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అవసరం

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి విలువలతో కూడిన జీవన గమనాన్ని అలవర్చుకోవాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకర్‌నారాయణ అన్నారు. గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరిన నూతన విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు పలు అంశాలపై విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, డాక్టర్ పి.స్వర్ణలత, బి.రాధాకృష్ణమూర్తి, జోగినాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ శంకర్‌నారాయణ

శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ప్రసాదరావు



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పీవీవీడీ ప్రసాదరావు నియమితులయ్యారు. ఈయన గ్రేటర్ విశాఖపట్నంలో జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. ఇప్పటివరకు కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించిన చల్లా ఓబులేష్ రెగ్యులర్ పోస్టు సుడా వైస్ చైర్మన్‌గా విధుల్లో కొనసాగుతారు.

చినుకు పడితే చెరువే!


రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా పరిషత్ వెనుక ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలో చినుకు పడితే రోడ్డు చెరువుగా మారుతోంది. కాలువ నీరంతా బయటకు వచ్చి రోడ్డుపైనే నిలిచిపోతోంది. ఇటీవల కాలువ పనులను స్థానిక శాసన సభ్యుడు ప్రారంభించినా పనులు ముందుకు సాగడం లేదు. తొందరగా కాలువ పనులు పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అనాథలకు అన్నదానం

శ్రీకాకుళం కల్చరల్: సినీ నటుడు అక్కినేని నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా అక్కినేని ఫ్యామిలీ ఫ్యాన్సు ఆధ్వర్యంలో నగరంలోని శాంతా కల్యాణ్ అనురాగ నిలయంలో గురువారం అన్నదానం నిర్వహించారు. వృద్ధులు, అనాథలు, మానసిక దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, ఫ్యాన్స్ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు జె.బోసు, గాంధీ, జిల్లా అధ్యక్షుడు ఎల్.శ్రీను, ఉపాధ్యక్షులు ఎ.మూర్తి, కార్యదర్శి ఈ.శోభన్, ఆర్గనైజర్ విజయ్, సలహాదారులు సత్య, హరగోపాల్, పి.సంతోష్, శివ, ఎస్.త్రినాథ, డి.హరీష్, వి.తేజ తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని సన్‌మ్యాక్స్ థియేటర్‌లో నాగార్జున పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేసి థియేటర్ సిబ్బందికి గిఫ్టులు, భోజనం అందజేశారు. కార్యక్రమంలో సన్‌మ్యాక్స్ థియేటర్ మేనేజర్ సతీష్, సరస్వతి థియేటర్ మేనేజర్ చిన్నరాజు, అక్కినేని నాగచైతన్య, అఖిల్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురుచరణ్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ శరత్, శివ, లండ శ్రీను, శోభన్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నారుల మధ్య కేక్ కట్‌చేస్తున్న అభిమానులు

ఘనంగా క్రీడా దినోత్సవం


శ్రీకాకుళం మహిళా కళాశాలలో ఎండీ కాసింఖాన్ దంపతులను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు


శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ, అధ్యాపకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగిన క్రీడా దినోత్సవంలో అంతర్జాతీయ వెటరన్ అథ్లెట్ ఎండీ కాసింఖాన్, కళావతి దంపతులను ఘనంగా సత్కరించారు. పీడీ ఎ.మోహన్‌రాజు, వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకర్‌నారాయణ, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, డాక్టర్ చిన్నారావు, టి.ఆదిలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఇటీవలి జాతీయస్థాయిలో మెరిసిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అభినందించారు. వ్యాయామ విద్య విభాగాధిపతి బర్రి మోహనరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.సత్యనారాయణ, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ పోలినాయుడు, ఆదినారాయణ, సీహెచ్ రామమూర్తి, శశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: క్రీడాకారులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజిని అన్నారు. వర్సిటీలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వ హించారు. ధ్యాన్ చంద్ చిత్రటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ అడ్డయ్య, రిజిస్ట్రార్ సుజాత, ప్రిన్సి పాల్ అనురాధ, స్పోర్ట్స్ డీన్ కావ్యజ్యోత్స్న, స్పోర్ట్స్ కార్యదర్శులు శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు. చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కాలేజ్, ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్‌ల్లో క్రీడా దినోత్సవం నిర్వహించారు. కళాశాలల్లో పీడీలను సన్మానించారు. ప్రిన్సిపాళ్లు వై.శ్రీనివాసరావు, రమణమూర్తినాయుడు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాక కస్తూర్బా పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులు పలు క్రీడా విన్యాసాలు చేశారు. పలు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. మండలంలోని పలు పాఠశాలలు, గ్రంథాలయాల్లో తెలుగుభాష, క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు.


ఎచ్చెర్ల క్యాంపస్: మాట్లాడుతున్న వీసీ రజిని


ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాక కస్తూర్బాలో విద్యార్థినుల విన్యాసం

వైభవంగా వేణుగోపాలుని కల్యాణం

శ్రీకాకుళం కల్చరల్:

నగరంలోని గుడివీధిలో ఉమారుద్రకోటేశ్వర దేవాలయంలో గురువారం ఏకాదశి సందర్భంగా వేణుగోపాల స్వామి కల్యాణం నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామూర్తి, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాల స్వామి కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో గన్నవరపు కృష్ణారావు, రాజేశ్వరమ్మ దంపతులు, పెంట శ్రీనివాస శర్మ, లలితా మండలి సభ్యులు, ఈఓ సర్వేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

31న శనిత్రయోదశి..

ఈ నెల 31న శనిత్రయోదశి అమావాస్య ముందు వస్తోందని అర్చకులు శ్రీరామమూర్తి తెలిపారు. ఆ రోజున కోటేశ్వరస్వామి దేవాలయంలోని నవగ్రహాల మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు.


వేణుగోపాలుని కల్యాణ వేడుకలు

తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటుదాం

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో గురువారం తెలుగు భాషా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషోద్యమ పితామహుడిగా కీర్తిగడించిన గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అమ్మలాంటి మధురమైన మాతృభాష గొప్పతనాన్ని ముఖ్యవక్తలు విద్యార్థులకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్


జి.సిగడాం: ఆనందపురం ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, చిన్నారులు


శ్రీకాకుళం రూరల్: కలం జ్ఞాపకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గురజాడ విద్యాసంస్థల అధినేత జివిస్వామినాయుడు, రచయిత గౌరీశంకర్ తదితరులు


శ్రీకాకుళం అర్బన్: గాంధీ స్మృతివనంలో గిడుగు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్, కమిటీ ప్రతినిధులు


శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి


శ్రీకాకుళం న్యూకాలనీ:మహిళా డిగ్రీ కళాశాలలో బి.గౌరీశంకర్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్ర, శంకర్‌నారాయణ, అధ్యాపకులు


శ్రీకాకుళం న్యూకాలనీ:శర్వాణి విద్యాలయంలో గిడుగు చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న అంధవరపు సూరిబాబు


శ్రీకాకుళం రూరల్: పెదబాడు అంబేడ్కర్ గురుకులంలో గిడుగు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి


గిడుగుకు జేజేలు పలుకుతున్న తెరవే సభ్యులు


శ్రీకాకుళం న్యూకాలనీ: న్యూసెంట్రల్ స్కూల్‌లో ఎన్.నర్సింహమూర్తిని సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, బి.మల్లేశ్వరరావు


శ్రీకాకుళం న్యూకాలనీ:శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉన్న గిడుగు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్, అతిథులు, అధ్యాపకులు


రణస్థలం: గిడుగు చిత్రపటానికి పూలమాల వేస్తున్న కేజీబీవీ సిబ్బంది


ఎచ్చెర్ల క్యాంపస్: బీఆర్ఏయూలో తెలుగు సహాయ ఆచార్యులు ఉదయ్ కిరణ్ రాసిన 'ఖాకీ చొక్కా' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ రజిని, అతిథులు


శ్రీకాకుళం కల్చరల్: నామ విజ్ఞానవేత్త వాండ్రంగి కొండలరావును సత్కరిస్తున్న కాకినాడ ఆదిత్య కళాశాల సిబ్బంది


శ్రీకాకుళం అర్బన్ : జిల్లా గ్రంథాలయంలో గిడుగు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది